నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు మూసివేత


మూసివేసిన సాగర్ ప్రాజెక్టు క్రస్ట్‌గేట్లు

నందికొండ, సెప్టెంబర్ 11 : నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో డ్యాం 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను బుధవారం ఎన్నెస్పీ అధికారులు నిలిపివేశారు. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 589.10(309.3558 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉంది. ఎడమ కాల్వ ద్వారా 2,210 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 9,104, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,516, వరద కాల్వ ద్వారా 600, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుంది. రిజర్వాయర్ నుంచి మొత్తం 43,230 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతున్నది.

క్రస్ట్ గేట్ల ద్వారా 416.50 టీఎంసీలు

ఈ సీజన్‌లో నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద వచ్చి చేరుతుండగా ఆగస్టు 5న డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడులను ప్రారంభించి మొత్తం 31 రోజుల పాటు 416.50 టీఎంసీ నీటిని దిగువకు విడుదలను చేశారు. గేట్లతో పాటు జలవిద్యుత్ కేంద్రం, కాల్వల ద్వారా మొత్తం 585.80 టీఎంసీల నీటిని విడుదల చేయగా, ఈ సీజన్‌లో సాగర్ రిజర్వాయర్‌కు 771 టీఎంసీ ఇన్‌ఫ్లో వచ్చి చేరిందని ఎన్నెస్పీ అధికారులు తెలిపారు.

మూసీకి తగ్గిన ఇన్‌ఫ్లో

కేతేపల్లి : మూసీ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో తగ్గడంతో అధికారులు ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను బుధవారం పూర్తిగా మూసివేసారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టులోకి 2,724.86 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే వస్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు (4.46 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 643.08 అడుగులు(3.96 టీఎంసీలు) ఉన్నట్లు అధికారులు తెలిపారు.

వినాయకుడికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పూజలు


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాయకులు

హాలియా, సెప్టెంబర్ 11 : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీ 3 వార్డులో సీకే యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహం వద్ద బుధవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి వియజేందర్‌రెడ్డితో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నామిని ఆనంద్ దంపతులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు వడ్డే సతీశ్‌రెడ్డి, కౌన్సిలర్ అన్నెపాక శ్రీను, మాజీ ఎంపీటీసీ గడ్డం రమణయ్య, సీకే యూత్ అధ్యక్షుడు బండి రమేశ్ పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పట్టించుకోని ప్రభుత్వం

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 11: ఇటీవల కురసిన వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని, విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వ పట్టించుకోవడం లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలకు దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న ఆలోచన తప్ప ప్రజలకు మేలు చేయాలనేది లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ ఫీవర్, చికున్ గున్యా ప్రబలుతున్నా వైద్యారోగ్యశాఖ పట్టించుకోవడం లేదన్నారు. హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో అక్రమ కట్టాడాల కూల్చివేతలను సీఎం రేవంత్‌రెడ్డి హీరోయిజంగా భావిస్తున్నాడని, కనీసం ఉరివేసే ముందైనా చివరి కోరిక అడుగుతారని, నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు ఏంటని ప్రశ్నించారు. రైతులకు పంటపై రూ.500 బోనస్ ఇస్తా అని చెప్పి ఇవ్వలేదని, ఇప్పుడేమో సన్న వడ్లకు ఇస్తానని అంటున్నారని తెలిపారు. సమావేశంలో బీజేపీ నాయకులు గంగిడి మనోహర్‌రెడ్డి, వీరేంద్రగౌడ్, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, వీరేల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, పిల్లి రామారాజు, సాంబయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి :ఎస్ఐ

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 11 : వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ రామ్మూర్తి సూచించారు. బుధవారం మండంలోని రోడ్లపై గుర్తించిన బ్లాక్‌స్పాట్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రాంగ్‌రూట్‌లో వచ్చి ప్రమాదాలకు కారకులు కావద్దన్నారు. బైక్‌పై వెళ్లే వారు హెల్మెట్ తప్పక ధరించాలని, ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట చిన్న అడిశర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

'పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలి'

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11: గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పారిశుధ్యంపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నాటిన మొక్కలు బతికేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాక్లయింటు అగు శ్రీ చింత ఏర్లేశం తండ్రి : కీ॥గే॥ పెద్దులు (Mobile No 8639846486), వయస్సు : 63 సం॥లు వృత్తి : రేషన్ డీలర్, నివాసం : H.No.2-2-19/D, హిందుపూర్ జమా మసీదు, నల్లగొండ పట్టణం & జిల్లా గారు. శ్రీమతి సాబెరా బేగమ్, భర్త : మహ్మద్ బషీర్ అహ్మద్, వయసు :45సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం :H.No.2-1-146, జమా మసీదు, నల్గొండ జిల్లా గారికి వారసత్వముగా సంక్రమించిన ఈ క్రింద తెలిపిన ఆస్తిని తమ ఉమ్మడి కుటుంబ అవసరముల కొరకు మాత్రమే అమ్ముటకు నిర్ణయించుకొని అమ్మజూపగా అట్టి ఆస్తిని నా క్లయింటు కొనుటకు నిర్ణయించుకొని అమ్మకపు సొమ్ములో ఈ వ్యవహారములో నమ్మకం కొరకు రూ. 6,00,000/-(ఆరు లక్షల రూపాయలు మాత్రమే) భయానాగా చెల్లించడం జరిగినది.

ఆస్తి వివరములు

నల్లగొండ పట్టణము, జమా మసీదు నివాస ప్రాంతములో 399.21 చ॥గ॥=333.79 చ॥మీ॥ మొత్తం విస్తీర్ణము గల H.No. 2-1-146 లో పడమటి భాగము (Western part) అయిన 180 చ॥గ॥ (60ఫీట్లు x 27 ఫీట్లు)=150.50 చ॥మీ॥ విస్తీర్ణములో ఉన్న రేకుల షెడ్డు గల ఇల్లు ఈ క్రింది హద్దులలో గలదు. **ఉత్తరము** : 34 ఫీట్ల రోడ్డు, **దక్షిణము**: MA హమీద్ గారి ఇల్లు, **తూర్పు**: సాబెరా బేగమ్ గారి ఇల్లు, (H.No.2-1-146 లోని తూర్పు భాగము), **పడమర**: లాలాన్ బీ గారి ఖాళీ స్థలము.

కావున పైన పేర్కొనబడిన ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఏడు రోజులలో ఈ క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు. తదుపరి ఎలాంటి అభ్యంతరములు లేని ఆస్తిగా భావించి నా క్లయింటు పై ఆస్తిని ఏడు రోజుల అనంతరము ఏ సమయములోనైనా రిజిస్ట్రేషన్ చేయించుకొనగలరు.

ఇట్లు : **గుంటి నరేందర్**, అడ్వకేట్
షాప్ నెం.5, BGR కాంప్లెక్స్, ప్రకాశం బజార్
నల్లగొండ, సెల్ : 9885343994

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★Hyd. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు ఫర్ సేల్... మీ పిల్లల బంగారు భవిష్యత్తు... శ్రీశైలం హైవే. Cont: 8008091512.
NT-332647

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కాంక్షి సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

గణేశ్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

- 9 ఫీట్లలోపు విగ్రహాలు వల్లభరావు చెరువులో
- అంతకు పైబడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం
- డీఎస్పీ శివరాంరెడ్డి

నీలగిరి : శాంతిసంఘం సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నీలగిరి, సెప్టెంబర్ 11: గణేశ్ నిమజ్జనం, శోభాయాత్ర శాంతియుతంగా జరుపుకునేలా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. బుధవారం పోలీస్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన శాంతిసంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ పట్టణంలో పెద్ద ఎత్తున విగ్రహాలను ఏర్పాటు చేసినందున నిమజ్జన సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసుల సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకోవాలన్నారు. 9 ఫీట్లకు పైబడిన విగ్రహాలను వల్లభరావు చెరువులో, అంతకు పైబడిన విగ్రహాలను 14వ మైలురాయి వద్ద నిమజ్జనం చేసేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రతి విగ్రహానికి రూట్‌మ్యాప్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయా విగ్రహానికి కేటాయించిన మార్గంలోనే తరలించాలన్నారు. అవసరమైన అన్ని మార్గాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో గత ఈతగాళ్లను కూడా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టమ్, పటాకులు కాల్చడం వంటివి చేయవద్దని సూచించారు. సమావేశంలో సీఐలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, డానియల్‌కుమార్, క్రాంతి, ఎస్ఐలు నాగరాజు, శంకర్, ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతిసంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

ప్రశాంతంగా నిర్వహించాలి

కొండమల్లేపల్లి : వినాయక నవరాత్రి ఉత్సవాల అనంతరం గణేశ్ విగ్రహాల నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ రాంరెడ్డి సూచించారు. బుధవారం మండంలోని పెండ్లిపాకల రిజర్వాయర్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను తాసీల్దార్ ప్రశాంత్, ఎస్ఐ రామ్మూర్తితో కలిసి ఆయన పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసుశాఖ నిబంధనలు పాటించాలన్నారు.

మూసీ వాగువద్ద ఏర్పాట్ల పరిశీలన

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు మూసీ వాగులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను బుధవారం తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్, ఎస్ఐ క్రాంతికుమార్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే వారికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

రాష్ట్రస్థాయి కళాప్రదర్శనల్లో మాదారం కళాకారుడు

కళాప్రదర్శన నిర్వహిస్తున్న మామిడి శ్రీను

శాలిగౌరారం, సెప్టెంబర్ 11 : సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ వారు బుధవారం హైదరాబాలోని కోఠి ఉమెన్స్ కాలేజీ ఆవరణలో పౌష్టికాహారం, రక్త హీనత, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాదారం కలాన్ గ్రామానికి చెందిన కళాకారుడు మామిడి శ్రీను పల్లె సుద్దులు ప్రదర్శించారు. రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో తన ప్రదర్శనకు అవార్డు లభించినట్లు శ్రీను తెలిపారు.

బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

నాంపల్లి, సెప్టెంబర్ 11 : బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో బుధవారం వెలుగు చూసింది. ఎస్ఐ శోభన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. చండూర్ మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పోలె శ్రీను నేరళ్లపల్లి గ్రామంలో జరిగిన బంధువుల అంత్యక్రియలకు మంగళవారం బైక్‌పై వచ్చాడు. రాత్రి తిరిగి ఇంటికి బయల్దేరాడు. నేరళ్లపల్లి గ్రామ శివారులో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడింది. దాంతో తీవ్రంగా గాయపడిన శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు గ్రామ శివారుకు వెళ్లిన గ్రామస్తులు అతడి మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ శోభన్‌బాబు అక్కడికి చేరుకొని మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

శాలిగౌరారం, సెప్టెంబర్ 11 : విద్యుదాఘాతంతో మండలంలోని చిత్తలూర్ గ్రామానికి చెందిన బాసాని శ్రీనుకు చెందిన కాడెద్దు బుధవారం మృతి చెందింది. శ్రీను తన ఎద్దులను మేతకు వదిలిపెట్టగా గ్రామశివారులోని కాటమయ్య గుడి సమీపంలో గడ్డి మేస్తుండగా తెగిపడి ఉన్న విద్యుత్ వైరు తగలడంతో మృతి చెందింది.

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని ఎర్రచెరువుతండాకు చెందిన రమావత్ లచ్చు ఆవు మేత కోసం అడవికి తీసుకెళ్లగా 11కేవీ వైర్ మీద పడి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఆవు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

వైటీపీఎస్‌లో చోరీలకు పాల్పడిన నిందితుల అరెస్ట్

- రూ.26 లక్షలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్‌చంద్ర పవార్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 11: దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఆవరణ నుంచి కొంతకాలంగా కాపర్ వస్తువులను చోరీ చేస్తున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కొద్ది రోజులుగా వైటీపీఎస్‌లో కాపర్ వైర్లు చోరీకి గురవుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు ఆధ్వర్యంలో సీఐలు నాగార్జున, వీరబాబు కేసు దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలోని ఈదులగూడలో ఉన్న పగడాల బాలరాజుకు చెందిన పాత ఇనుప సామాను షాపు వద్ద 8 మంది నిందితులు ఉన్నట్లు తెలిసి వారిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణం చైతన్యనగర్‌కు చెందిన మేకల శ్రీను, దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడేనికి చెందిన పెండెం భాస్కర్, సాత్‌తండాకు చెందిన గుగులోతు రఘు, గుగులోతు రాముడు, దుబ్బతండాకు చెందిన కొర్ర శివ, తాళ్లవీరప్పగూడేనికి చెందిన చెన్నబోయిన నాగయ్య, మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన బత్తుల జానకిరాములు, ఈదులగూడకు చెందిన పగడాల బాలరాజు కొంతకాలంగా వైటీపీఎస్‌లోకి అక్రమంగా ప్రవేశించి ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉంచిన కాపర్ వస్తువులును దొంగిలించారు. వాటిని నిర్మానుష్య ప్రాంతాల్లో పోగు చేసి, కొన్ని రోజుల తర్వాత తమ వాహనాల ద్వారా మిర్యాలగూడలోని పలు పాత ఇనుప దుకాణాల్లో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. నిందితులు 8 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరి నుంచి రూ.26లక్షల నగదు, రెండు మహేంద్ర క్యాంపర్ వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సమావేశంలో సీఐలు, ఎస్ఐ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన


భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, సెప్టెంబర్ 11 : మండలంలోని ఏపూరు గ్రామంలో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కె. నర్సింహ, ఎంపీఓ రమేశ్, సీడీపీఓ లావణ్యకుమారి, ఏసీడీపీఓ వెంకటమ్మ, సునీత, కార్యదర్శి మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల పీహెచ్‌సీలో రాష్ట్ర వైద్యుల బృందం తనిఖీ

పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న వైద్యుల బృందం

చిట్యాల, సెప్టెంబర్ 11 : చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్యుల బృందం బుధవారం తనిఖీ చేసింది. డాక్టర్ అనూష, డేవిడ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్స్ సభ్యులు ఇమ్యునైజేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐఓఎస్.పద్మ మాట్లాడుతూ 14 వ్యాధుల నుంచి రక్షణ కల్పించటానికి పిల్లలకు ఇస్తున్న వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో ఎస్ఓ పి.కృష్ణ, వీసీసీఎం ఉదయ్‌రాజు, పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటేశం, సీహెచ్ఓ నర్సింగరావు పాల్గొన్నారు.

పోషకాహార లోపం నివారణపై దృష్టి సారించాలి

కట్టంగూర్, సెప్టెంబర్ 11 : చిన్నారుల్లో పోషకాహార లోపం నివారణపై దృష్టి సారించాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి అస్లమ్ సూచించారు. మండలంలోని గార్లబాయిగూడెంలో బుధవారం నిర్వహించిన పోషణ మాస వారోత్సవ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద రాణి, పాఠశాల హెచ్ఎం నారాయణ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించి ఉన్నత స్థానానికి ఎదుగాలి

- మాజీ జడ్పీటీసీ రవికుమార్

గుర్రంపోడు: క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న రవికుమార్

గుర్రంపోడు,సెప్టెంబర్ 11: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదుగాలని మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ కోరారు. మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్లో బుధవారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. వివిధ పాఠశాలల నుంచి 250 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల నిర్వహణకు మాజీ జడ్పీటీసీ రూ.10వేల విరాళం అందించారు. దాంతో ఎంఈఓ రాము, పీడీలు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆపర్ణ. హెచ్ఎం మంగ్యానాయక్, పీడీలు నాగేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

కట్టంగూర్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ మేక నాగయ్య అన్నారు. మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను బుధవారం కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు ఆటల్లో ప్రతిభ కనబర్చి మండలానికి పేరు తేవాలని కోరారు. పీఈటీలు విజయకుమార్, రాజశేఖర్‌రెడ్డి, పుల్ల య్య, మాణిక్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు బుధవారం చిట్యాల హైస్కూల్‌లో ఎంఈఓ కె.నర్సింహ ప్రారంభించారు. 8 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల అండర్-14 కబడ్డీ పోటీల్లో చిట్యాల, గుండ్రాంపల్లి, అండర్ 17 విభాగంలో చిట్యాల, చిన్నకాపర్తి, అండర్ 14 బాలుర విభాగంలో వెల్మినేడు, లొయోల స్కూల్, అండర్ 17లో వెల్మినేడు, పెద్దకాపర్తి పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బ్రహ్మయ్య, పీడీలు జానకి, మాధవి, శ్రీదేవి, గఫార్, వెంకటరమణ, శ్రీనివాసు, శైలజ, కవిత, మంజుల పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- డీఎంహెచ్ఓ శ్రీనివాస్

రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

త్రిపురారం, సెప్టెంబర్ 11: గ్రామాల్లో పని చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపీ, బ్లడ్ శాంపిల్స్, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, ఇంజక్షన్ వేయడం, గ్లూకోజ్ పెట్టడం, రక్త పరీక్షలు చేయడం వంటివి చేయవద్దని సూచించారు. జ్వరం వస్తే అనవసరంగా రక్త నమూనాలను సేకరించి డెంగ్యూగా భయపెడుతున్నారని తెలిపారు. అన్ని జ్వరాలు డెంగ్యూ కాదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెలలో 142 డెంగ్యూ కేసులు నమోదయ్యాయన్నారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్‌లో విష జ్వరాలు వస్తున్నాయని, వాటికి సంబంధించిన మందులు అన్ని పీహెచ్‌సీల్లో ఉన్నాయని తెలిపారు. ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి జ్వరాల బారిన పడకుండా రక్షించుకోవాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి, పీహెచ్‌సీ వైద్యుడు రమావత్ శంకర్, సీహెచ్ఓ మాతంగి వెంకటయ్య, టెక్నీషియన్ వెంకన్న, సూపర్‌వైజర్ పుట్ట గోపాల్‌రెడ్డి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి

- ఎమ్మెల్యే బాలూనాయక్

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), సెప్టెంబర్ 11 : దేవరకొండ నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాల మేరకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. దేవరకొండ 8వ వార్డు గాంధీనగర్ టీటీడీ కల్యాణ మండపం, 10వ వార్డు అయ్యప్పనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రాహత్‌అలీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు యూనుస్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, దేవేందర్‌నాయక్, హనుమంతు వెంకటేశ్‌గౌడ్, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి, శ్రీనివ